## 129. ఇస్తిగ్ ఫార్ మరియు తౌబా వచనాలు

248. అల్లాహ్ సాక్షిగా! నేను ప్రతి దినము డెబ్బైసార్లకంటే ఎక్కువ అల్లాహ్‌ను మన్నింపుకై వేడుకుంటాను, మరియు పశ్చాత్తాపంతో ఆయన వైపునకు మరలుతుంటాను అని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సెలవిచ్చారు[1] (బుఖారీ).

249. ప్రజలారా! పశ్చాత్తాపంతో అల్లాహ్ వైపునకు మరలండి నేనయితే రోజుకు వందేసి సార్లు క్షమాపణకై అర్థిస్తూ ఉంటాను. అని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సెలవిచ్చారు[2] (ముస్లిం).

250. ఎవరయితే **"అస్తగ్ ఫిరుల్లాహల్ అదీమల్లదీ లా ఇలాహ ఇల్లా హువల్ హయ్యుల్ ఖయ్యూము వ అతూబు ఇలైహి"** అని పలుకుతారో అల్లాహ్ అతన్ని క్షమిస్తాడు ఒకవేళ అతను యుద్ధభూమి నుండి పారిపోయిన వాడైనా సరే అని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సెలవిచ్చారు.[3] (అబూదావూద్, అహ్మద్, తిర్మిదీ 3-182).

---

1. అల్ బుకారీ అల్ ఫతహ్ 11/101.

2. ముస్లిం 4/2076.

3. దీనిని అబుదావూద్ ఉల్లేఖించారు 2/85, అత్తిర్మిదీ 5/569, అల్ హాకిం 1/115 సహీహ్ మరియు అజ్జహబీ ఏకీభవించారు. అల్బానీ గారు దీనిని సహీహ్-

251. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రకటించారు: రాత్రి చివరి గడియలలో ప్రభువు దాసునికి అతి చేరువలో ఉంటాడు. ఆ వేళ అల్లాహ్‌ను స్మరించే వారిలో మీరు కూడా చేరాలనుకుంటే చేరండి. (నిసాయి, హాకిమ్, తిర్మిదీ 2-183).[1]

252. సజ్దా స్థితిలో దాసుడు అల్లాహ్‌కు అతి చేరువలో ఉంటాడు. కనుక ఆ స్థితిలో మీరు (అల్లాహ్‌ను) ఎక్కువగా వేడుకోండి అని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సెలవిచ్చారు.[2] (ముస్లిం, అబుషేబా).

253. అప్పుడప్పుడు నా మనసుకు ఏదో ఆవహించినట్టు అనిపిస్తుంది. అప్పుడు నేను రోజుకు నూరుసార్లు అల్లాహ్‌ను క్షమాపణకై అర్థిస్తూ ఉంటాను అని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సెలవిచ్చారు[3] (ముస్లిం).

---

–అన్నారు. చూడుము సహీహ్ అత్తిర్మిదీ 3/182 జామిఅ అల్ ఉసూల్ లి అహాదీథుర్రసూల్ సల్లల్లాహు అలైహి వసల్లం 4/389–390 అల్ అర్నావూత్ శోధన.

1. దీనిని అత్తిర్మిదీ, అన్నిసాఈ 1/279, మరియు అల్ హాకిం ఉల్లేఖించారు. చూడుము సహీహ్ అత్తిర్మిదీ 3/183 మరియు జామిఅ అల్ ఉసూల్ లి అహాదీథుర్రసూల్ సల్లల్లాహు అలైహి వసల్లం 4/144.

2. ముస్లిం 1/350.

3. దీనిని ముస్లిం ఉల్లేఖించారు 4/2075, ఇబ్నుల్ అథీర్ అలా అన్నారు: "లయుఘాను అలా ఖల్‌బీ" నాహృదంపై మీద పొర వచ్చినప్పుడు అంటే, దీని అర్థం : తప్పిదం పొరపాటు (మరచిపోవుట) : ఎందుకంటే రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వ సల్లం ఎల్లప్పుడు అధికంగా స్మరణలో నిమగ్నులై ఉండేవారు, అయితే ఎప్పుడైనా కొన్ని సమయాలలో వారు మరచిపోతే దానిని వారు తన తప్పిదముగా లెక్క కట్టేవారు మరియు క్షమాభిక్ష వేడుకునేవారు. చూడుము జామిఅ అల్ ఉసూల్ 4/386.